కురుమలు ఐక్యతకు నిదర్శనం

ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, బీర్ల అయిలయ్య

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

లింగాలఘనపురం; జనవరి 16 : కురమ కుల స్తులు ఐక్యతకు నిదర్శన మని, తనను ఎన్నికల్లో పార్టీలకతీతంగా నిలిచి గెలి పించారని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. లింగాలఘనపు రంలో గురువారం జరిగిన కార్యక్రమాల్లో కురుమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించి, గోదావరి జలాలపై ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ జిల్లాకు చెందిన దొడ్డి కొము రయ్య, చుక్క సత్తయ్య సేవలను మరువ లేమన్నారు. వారి జ్ఞాపకార్థం రూ.కోటితో స్మారక భవనం నిర్మిస్తామన్నారు. వారం రోజుల్లో లింగాలఘనపురం చెరువును గోదా వరి జలాలతో నింపుతామన్నారు. కార్యక్రమాల్లో కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడు సేవెల్లి సంపత్, నాయకులు కంచె రాములు, బాల్నె సిద్దిలింగం, గవ్వల మల్లేశం, కొల్లూరి శివకుమార్, ఏలె నరసింహమూర్తి, కేమిడి భిక్షపతి, వంగ ఉప్ పలయ్య, బెజ్జం అంజనేయులు పాల్గొన్నారు.

కోమాల్లలో రైతులకు అవగహన కల్పిస్తున్న దేశ్‌పాండే సంస్థ ప్రతినిధి

పంటల్లో రసాయన ఎరువులు వాడొద్దు

రఘునాథపల్లి, జనవరి 16 : రైతులు పంటలు పండించేందుకు అధిక మొత్తంలో రసాయన ఎరువులు వాడి, భూమిని కలుషితం చేయవద్దని దేశ్‌పాండే సంస్థ ప్రతి నిధి గంపల అబ్బయ్య కోరారు. మండలంలోని కోమాల్లలో గురువారం రైతులకు పత్తి ఇతర పంటల సాగుపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా అబ్బయ్య మాట్లాడుతూ పత్తి పంట పూర్తయిన తర్వాత కట్టేను కాల్చవద్దని, వరి సాగు చేసే సమయంలో ముందుస్తుగా పచ్చిరొట్ట, జనుములు సాగు చేసి పొలంలో కలియ దున్నితే అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. ఎక్కువ రసాయన ఎరువులు వాడడం వల్ల ప్రయోజనం ఉండదన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, రైతులు మంద రాములు, బంద రవీందర్, బండి ఎల్లయ్య, వంగపండ్ల సత్తయ్య పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడోత్సవాలు ముగింపు

నర్మెట, జనవరి 16 : మండల కేంద్రంలో సంక్రాంతి పురస్కరించుకొని నిర్వహిం చిన క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. పోటీల్లో 15 టీంలు పాల్గొనగా ఎల్లమ్మ బజార్-ఏ టీం మొదటి బహుమతి రూ.5వేలు, ఎల్లమ్మ బజారు-బీ టీం రెండో బహుమతి రూ.3వేలు అందుకుంది. బెస్టు ఫీల్డర్‌గా పొన్నం సాత్విక్, బెస్ట్ బౌలర్‌గా కొన్నె లక్ష్మణ్, బెస్టు బ్యాట్స్‌మన్‌గా బండి రంజిత్‌కు బహుమతులు అందించారు. కార్యక్రమంలో గంగం నర్సింహారెడ్డి, రాజబోయిన లక్ష్మీనారాయణ, కన్నెబోయిన రామకృష్ణ, చెవుల పరశురాములు, ప్రజ్ఞాపురం శ్రీధర్ పాల్గొన్నారు.

తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భాస్కర్


నియామక పత్రం అందుకుంటున్న భాస్కర్

రఘునాథపల్లి జనవరి 16 : తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండ లంలోని జాఫర్‌గూడెం గ్రామానికి చెందిన కావటి భాస్కర్‌ను నియమిం చారు. ఈ మేరకు హైదరాబాద్‌లో సంఘం జాతీయ అధ్యక్షుడు మేకల రాములు చేతుల మీదుగా భాస్కర్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లా డుతూ తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ లోకల్ కోర్టు

జఫర్‌గడ్, జనవరి 16 : మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఆవరణలో టీజీఎన్పీటీ సీఎల్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టును నిర్వహిం చనున్నట్లు విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ వేణు గోపాలాచారి ఒక ప్రకట నలో తెలిపారు. వినియోగదారులు విద్యుత్ పునరుద్ధరణ, కాలి పోయిన ట్రాన్స్‌ఫా ర్మర్లు మార్చడం, లో వోల్టేజీ హెచ్చు తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, కేట గిరి మార్పు, సర్వీస్ రద్దు తదితర సమస్యలపై రాత పూర్వకంగా ఫిర్యాదు చేయవ చ్చని పేర్కొన్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే లోకల్ కోర్టును స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సౌత్‌జోన్ క్రికెట్ పోటీల్లో పాల్గొన్న కేయూ టీం

సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ క్రికెట్‌లో కేయూ బోణీ

హనుమకొండ చౌరస్తా, జనవరి 16 : యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్ మొదటి మ్యాచ్‌లో కేయూ బోణీ కొట్టింది. కాకతీయ యూనివర్సిటీ వర్సెస్ దేవనగిరి యూనివర్సిటీ కర్ణాటక మధ్య జరిగిన మ్యాచ్‌లో మొదటగా టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన కేయూ టీం నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 196 పరుగులు చేసింది. రోహిత్‌రెడ్డి 51 పరు గులు, కెప్టెన్ విశాల్ యాదవ్ 51 పరుగులు చేశాడు. బ్యాటింగ్‌కు దిగిన దేవనగిరి యూనివర్సిటీ 35 పరుగులకే ఆలౌటైంది. కేయూ బౌలర్లు సంతోష్ 3 వికెట్లు, విశాల్ యాదవ్ 2, హరిప్రసాద్ 2, ఇబ్రహీం, వరుణ్ ఒక్కో వికెట్ తీశారు. కేయూ క్రికెట్ జట్టును స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ వెంకయ్య, కోచ్ మట్టెడ కుమారస్వామి, మేనేజర్ మహమూద్ అలీ అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

- వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి
- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా
- పాలకుర్తి ప్రభుత్వ దవాఖానలో ఆకస్మిక తనిఖీ
- నలుగురు డాక్టర్లు, 8 మంది సిబ్బందికి మెమోలు జారీ చేయాలని ఆదేశం

పాలకుర్తి : దవాఖానలోని ఫార్మసీని పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

పాలకుర్తి, జనవరి 16 : విధుల్లో ఆల సత్వం వహిస్తూ సమయ పాలన పాటిం చని సిబ్బందిపై చర్యలు తప్పవని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా హెచ్చరించారు. గురు వారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత శ్రేణి దవాఖానను ఆయన ఆకస్మి కంగా తనిఖీ చేశారు. రోగులతో వైద్య సేవల తీరుపై ఆరా తీశారు. సిబ్బంది పనీ తీరుతోపాటు రికార్డులు, ఫార్మసీని పరిశీ లించారు. ఈ సందర్భంగా విధులకు గైర్హా జరైనా సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా ఒక్క రోజే నలుగురు డాక్టర్లు, 8 మంది వైద్య సిబ్బంది విధులకు రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. వారికి మెమోలు జారీ చేయాలని జిల్లా వైద్యాధి కారికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది కచ్చి తంగా సమయ పాలన పాటించాలన్నారు. లేకపోతే చర్యలు తప్పవన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వైద్య సిబ్బంది నిత్యం రోగులకు అందుబాటులో ఉండాలని ఆదే శించారు. రోగులకు మందులు ఎప్పటిక ప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. పరిస్థితులకు అనుగుణంగా వైద్య సిబ్బంది గ్రామాల్లో అన్ని రకాల పరీక్షలు నిర్వహిం చాలని సూచించారు. ప్రభుత్వ దవాఖా నలో నాణ్యమైన 24 గంటల వైద్యాన్ని అందించాలన్నారు. దవాఖానలో రోగు లకు అన్ని రకాల వసతులు కల్పించాల న్నారు. నీటి సౌకర్యం కోసం పీఆర్‌డీఈని ఆదేశించారు. కాగా, కలెక్టర్ పలు మార్లు తనిఖీలు చేసినా, వైద్య సిబ్బందిని హెచ్చ రించినా సిబ్బంది ప్రవర్తనలో మార్పు రావడం లేదని పలువురు వాపోతున్నారు. 'యథారాజా తథా ప్రజా' అన్నట్లు ఉంది సిబ్బంది పనీతీరు. బయోమెట్రిక్ అమలు చేయాలన్నా కలెక్టర్ ఆదేశాలను వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నేటికీ అమలు చేయడం లేదని రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమానాయక్, తహ సీల్దార్ పీ శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములు, ఆర్ఐ రాకేశ్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

పాలకుర్తి/లింగాలఘనపురం : ప్రభుత్వ పథకాల అమలుకు నిర్వహించే సర్వేను అధికారులు అంకిత భావంతో చేపట్టాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. పాలకుర్తి మండల కేంద్రంతో పాటు లక్ష్మీనారాయణపురం గ్రామం, లింగాలఘనపురంలో జరుగు తున్న సర్వేను కలెక్టర్ స్వయంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు పక్కగా నిర్వహించాలన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందాలన్నారు. 20వ వరకు జరిగే క్షేత్ర స్థాయి సర్వేలో ఎలాంటి సమస్యలు తలె త్తకుండా జాగ్రత్తగా వ్యవహరించాల న్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట డీఆర్‌డీవో ఎన్ వసంత, పాలకుర్తి ఎంపీవో రవీందర్, డీటీ వేణు, ఆర్ఐ రాకేశ్, పంచాయతీ కార్యదర్శులు వెంకటాచారి, రేణుక, లింగాలఘనపు రంలో ఆర్డీవో గోపీరాం, తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, ఏవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ప్రవీ ణ్‌కుమార్, కారోబార్ బోయిని సురేశ్‌కు మార్ తదితరులు ఉన్నారు.


పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

ఫార్మాసిస్టుకు మెమో జారీ

నర్మెట, జనవరి 16 : మండల కేంద్రంలోని పీహెచ్‌సీని డీఎంహె చ్‌వో మల్లికార్జున్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా దవాఖానలోని రిజిస్టర్‌ను పరిశీలించారు. ఫార్మాసిస్టు రెండు రోజులుగా విధులకు హాజరుకాకపోవడంతో ఆయనకు మెమో జారీ చేస్తున్నట్లు తెలిపారు. దవాఖానలో సేవలు అందించేందుకు ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉన్నారని, వారు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఎలాంటి సమాచారం లేకుండా గైర్హాజరైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట వైద్యులు సీహెచ్ ఉద య్‌కిరణ్, ప్రసన్నకృష్ణ, దేవేందర్, వైద్య సిబ్బంది ఉన్నారు.


నూతన కమిటీ బాధ్యులతో సంఘం రాష్ట్ర ప్రతినిధులు

సిక్లిగర్ సేవా సంఘం జిల్లా నూతన కమిటీ

జనగామ చౌరస్తా, జనవరి 16 : తెలంగాణ సిక్లిగర్(కమ్మరి సిక్కులు) కులస్తుల సేవా సంఘం జనగామ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం అంబేద్కర్ నగర్ గురుద్వా రాలో సంఘం రాష్ట్ర కమిటీ బాధ్యుల ఆధ్వర్యంలో జిల్లా గౌరవ అధ్య క్షుడిగా తిలిపితియా ప్రేమ్‌సింగ్, జిల్లా అధ్యక్షుడిగా తిలిపితియా శంకర్ సింగ్, ఉపాధ్యక్షుడిగా టాంక్ గురుదేవ్ సింగ్, ప్రధాన కార్య దర్శిగా ధర్మేందర్ సింగ్, సహాయ కార్యదర్శులుగా జగ్‌పాల్ సింగ్, సంశేర్ సింగ్, కోశాధికారిగా టాంక్ జాలీం సింగ్, మెంబర్లుగా మరో తొమ్మిది మందిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ బాధ్యులు సంత్ సింగ్, అమర్ సింగ్, ఆనంద సింగ్, సుందర్ సింగ్, జగన్ సింగ్, జిల్లా నాయకులు ధారా సింగ్, సుర్జీత్, సేనా, ప్రతాప్, లఖాన్, బల్బీర్, సుర్జీత్, లాజన్, హర్జీత్ సింగ్ పాల్గొన్నారు.

జాతీయ సెమినార్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి

కేయూలో సెమినార్ పోస్టర్ల ఆవిష్కరణ

హనుమకొండ చౌరస్తా, జనవరి 16 : కాకతీయ విశ్వవిద్యాలయ జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24, 25న 'ఇన్నోవేటివ్ టెక్నిక్స్ ఇన్ ఎనిమల్ బయోటెక్నాలజీ అండ్ ఇమ్యునాలజీ ఫర్ డిసీస్ ప్రివెన్షన్ అండ్ మేనేజ్‌మెంట్' అనే అంశంపై జాతీయ సెమినార్ నిర్వ హిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకయ్య తెలిపారు. దీనికి సంబం ధించిన పోస్టర్లను వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో విభాగాధిపతి శమిత, ఆచార్య మామిడాల ఇస్తారి ఉన్నారు.

కేయూ ప్రొఫెసర్ ఏటూరి జ్యోతికి సంతాపం..

కేయూ తెలుగు విభాగ ఆచార్యులు ఏటూరి జ్యోతి ఇటీవల మృతి చెందగా, పరిపాలనా భవన ప్రాంగణంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి, కేయూ దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ రాంచంద్రం, పాలక మండలి సభ్యులు సురేశ్‌లాల్, రమ, చిర్ర రాజు ఉన్నారు.

ఎడ్లబండి ప్రదర్శనలో అపశ్రుతి

తరిగొప్పుల, జనవరి 16 : మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ఎడ్ల బండి ప్రదర్శనలో అపశ్రుతి నెలకొంది. ఎనుమల్ల ప్రవీణ్ అనే వ్యక్తికి ఎడ్లబండి ప్రదర్శనలో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం నిమ్స్‌కు తరలించారు. పేద కుటుంబానికి చెందిన ప్రవీణ్‌కు భార్య, కుమారులు, కుమార్తె ఉన్నారు. ప్రభుత్వం ఆయనకు ఆర్థికసాయం చేయాలని గ్రామ స్తులు కోరారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

చిల్పూరు, జనవరి 16 : మండలంలోని వేంకటే శ్వరపల్లెకు చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తోకల గోపాల్‌రెడ్డి(56) అనారోగ్యంతో గురువారం మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి పరామర్శించారు. గోపాల్‌రెడ్డి మృతదేహా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్, రైతుబంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ జనగామ యాద గిరి, జనగామ యూత్ నాయకుడు కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తోకల దివాకర్‌రెడ్డి ఉన్నారు.

అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం జిల్లా నాయకులు

జనగామ చౌరస్తా, జనవరి 16 : జనగామ పట్టణంలో కొత్తగా నిర్మిస్తున్న నేషనల్ హైవే 163 పనుల్లో భాగంగా బాణా పురం వద్ద అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట సీపీఎం ఆధ్వ ర్యంలో గురువారం ధర్నా నిర్వ హించారు. అనంతరం కలెక్టరేట్ ఏవో మన్సూరికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ బాణాపురం వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించకుంటే ఇందిరమ్మ కాలనీ, ఎల్లంల, సిద్దెంకి గ్రామాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతారన్నారు. అంతేకాకుండా ప్రజలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయకుంటే ప్రజలందరితో కలిసి ఉద్యమి స్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, ఉపేందర్, నరేందర్, గణేశ్, కల్యాణి, లింగం, శ్రీకాంత్, ప్రశాంత్, కనకాచారి, బండ సౌందర్య, బూడిద అంజమ్మ, రాజు, శ్రీను, ఆనందం, ఆంజనేయులు, దయాసాగర్, బాబు, మల్లేశ్ రాజ్, రేణుక, భవాని, లక్ష్మి, సుజాత, సుధాకర్, కల్యాణ్ పాల్గొన్నారు.

20న ఐటీఐ అప్రెంటిస్ షిప్ మేళా

జనగామ చౌరస్తా, జనవరి 16 : యాదాద్రి భువ నగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 20న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఐటీఐ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వ హించనున్నట్లు ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బీ హరి కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ జిల్లాలో ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేళాలో 8 కంపెనీలు పాల్గొంటున్నాయని, మరిన్ని వివరాలకు 98668 43920 నంబర్‌లో అభ్యర్థులు సంప్రదించాలని సూచించారు.

కేయూ ఆర్ట్స్ విభాగాల ఇన్‌చార్జి డీన్‌గా మనోహర్

హనుమకొండ చౌరస్తా, జనవరి 16 : కేయూ ఆర్ట్స్ విభా గాల ఇన్‌చార్జి డీన్‌గా సోషల్ సైన్సెస్ డీన్ మనోహర్‌ను నియ మిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జ్యోతి మృతి చెందడంతో ఈ ఖాళీ ఏర్పడింది. తిరిగి, ఉత్తర్వులు వచ్చేవరకు ఈ పదవిలో మనోహర్ కొనసాగుతారని పేర్కొ న్నారు. అలాగే, కేయూ విద్యా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపా ల్‌గా దూరవిద్యా కేంద్ర సంచాలకులు రామచంద్రాన్ని నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ రణధీర్ రెడ్డి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : విశ్వనాథపురంలో సర్వేలో అధికారులకు సూచనలు ఇస్తున్న అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

జఫర్‌గడ్ : మండల కేంద్రంలో ప్రభుత్వ పథకాల సర్వేను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో మాధురి కిరణ్ చంద్రషా

బచ్చన్నపేట : కొడవటూరు గ్రామంలో సర్వేను పరిశీలిస్తున్న డీఎస్‌వో సరస్వతి

సర్వేను సమగ్రంగా నిర్వహించాలి

- గ్రామాల్లో ప్రారంభమైన ప్రభుత్వ పథకాల సర్వే
- పలుచోట్ల క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు
- సిబ్బందికి పలు సూచనలు

స్టేషన్‌ఘన్‌పూర్/నర్మెట/జఫర్‌గడ్/కొడకండ్ల/ బచ్చన్న పేట/ తరిగొప్పుల/జనగామ రూరల్, జనవరి 16 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న నాలుగు సంక్షేమ పథకాల సర్వే పక్రియను అధికారులు సమగ్రంగా నిర్వహించాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) రోహిత్ సింగ్ సూచించారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గ పరిధిలోని విశ్వనాథపురం, పుచ్చపల్లి, కోమల్ల గ్రామాల్లో జరుగుతున్న సర్వే ప్రక్రియను గురువారం ఆయన పరిశీ లించి, సిబ్బందికి కీలక సూచనలు ఇచ్చారు. ఇంటింటికీ వెళ్లి పూర్తి వివరాలను సేకరించాలని, నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సర్వేలో భాగంగా విచారణలో తేలిన వివరాల ఆధారంగా అర్హుల జాబితాను రూపొందించను న్నట్లు తెలిపారు. అలాగే, నర్మెట మండలం వెల్దండ, కన్నెబో యినగూడెం, అమ్మాపురం గ్రామాల్లో సర్వేను అదనపు కలె క్టర్ పింకేశ్‌కుమార్ ఆకస్మికంగా పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ కేవీ రామానుజాచారి, ఎంపీడీవో అరవింద్, సీని యర్ అసిస్టెంట్ యాదయ్య, పంచాయతీ కార్యదర్శులు గణేశ్, అనిల్, వినయ్ తదితరులు ఉన్నారు. జఫర్‌గడ్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో జడ్పీ సీఈవో మాధురీ కిరణ్ చంద్రషా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని సర్వేపై చర్చించారు. గామ సభల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జఫర్‌గడ్‌లో సర్వేను జడ్పీ సీఈవో, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న పరిశీ లించారు. స్పెషలాఫీసర్ రాధాకిషన్, ఎంపీడీవో సుమన్, ఆర్ఐ అనిల్ బాబు, ఏవో కర్ణాకర్‌రెడ్డి, ఎంసీ కర్ణాకర్, ఏఈ వోలు ప్రశాంత్, శిరీష పాల్గొన్నారు. కొడకండ్ల మండలంలో నిర్వహించిన సర్వే రికార్డులను తహసీల్దార్ కార్యాయంలో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వీ హనుమానాయక్ పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ చంద్రమోహన్ తదితరులు ఉన్నారు. బచ్చన్నపేట మండలం కొడవటూరులో సర్వేను డీఎస్‌వో సరస్వతి పరిశీలించారు. సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే, తమ్మడపల్లిలో సర్వేను ఎంపీడీవో మల్లికార్జున్ పరిశీలించారు. తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఆర్ఐ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యద ర్శులు బృంగి రూపాచైతన్య, సౌజన్య, వీవోఏలు గంగం వాణి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. తరిగొప్పుల మండలం అంకుషాపూర్‌లో జరిగిన సర్వేను తహసీల్దార్ నాగేశ్వరాచారి పరిశీలించారు. సర్వే సమయంలో ప్రజలు అన్ని పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఎంఈవో రేష్మ, పంచాయతీ కార్యదర్శి మహేందర్, కారోబార్ కృష్ణ తదిత రులు పాల్గొన్నారు. జనగామ మండలం శామీర్‌పేటలో జరి గిన సర్వేను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివ రాజ్ పరిశీలించారు. ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్ కుమార్, కార్యదర్శి స్వప్న, పలువురు అధికారులు, సిబ్బంది, నాయ కులు పాల్గొన్నారు.

నర్మెట : వెల్దండలో సర్వేను పరిశీలించి, అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

కొడకండ్ల : తహసీల్దార్ కార్యాలయంలో సర్వే రికార్డులను పరిశీలిస్తున్న ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వీ హనుమానాయక్

తరిగొప్పుల : మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ నాగేశ్వరాచారి


జనగామ రూరల్ : శామీర్‌పేటలో ప్రభుత్వ పథకాల సర్వేలో పాల్గొన్న జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్